ప్రజాశక్తి

సోమవారం 20 మార్చి 2023



వీర వనిత మల్లు స్వరాజ్యం

ప్రథమ వర్ధంతి సభలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి

మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు, తదితరులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ / కర్నూలు కార్పొరేషన్

పీడిత ప్రజల కోసం తమ జీవితాన్ని ధారపోసిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో ఎపి రైతు సంఘం జిల్లా కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి సభ ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వర్ధంతి సభలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ మాట్లాడారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించిన మల్లు స్వరాజ్యం పీడిత ప్రజల కోసం జీవితం చివరిదాకా పోరాడిన వీర వనిత అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలో నైజాం నవాబు జాగిర్దారులకు వ్యతిరేకంగా తుపాకీ పట్టి పోరాడిన విప్లవ యోధురాలని అన్నారు. కూలి పెంచాలని సమానంగా సాటి ప్రజలను చూడాలని తన 13వ ఏటనే ఎర్రజెండా పట్టారని తెలిపారు. తన అన్న భీమిరెడ్డి నరసింహారెడ్డి బాటను ఎంచు కొని ప్రజల హక్కుల కోసం పేదరిక నిర్మూలన కోసం అకుంఠితమైన దీక్షతో పట్టుదలతో పోరాడారన్నారు. పేదలకు భూమి పంచాలని, భూస్వాముల దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాటం నడిపిన చరిత్ర మల్లు స్వరాజ్యం దని అన్నారు. ఎన్ని అవమానాలు ఎదురైనా ఎన్ని కష్టాలు వచ్చినప్పటికీ మొక్కవోని దీక్షతో ప్రజలను చైతన్య పరుస్తూ నిత్యం ప్రజలలో ఉంటూ పని చేశారని తెలిపారు. ఆ బాటలో పనిచేయడమే మల్లు స్వరాజ్యంకు మనం ఇచ్చే నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతామని అన్నారు. ఈ సభలో, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లయ్య, ఎ.కృష్ణ, సూరి, సంజన, మధు, అయ్యప్ప, వీరన్న, వెంకటేశ్వర్లు, అయ్యప్ప, పరమేష్, ఆంజనేయులు, సి.హనుమంతు, నరసింహులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం బాటలో నడవాలి

- ఐద్వా ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి సభ

తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం బాటలో ప్రతి మహిళ నడవాలని ఐద్వా జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఆదివారం కల్లూరు అర్బన్ 32వ వార్డు షరీఫ్ నగర్‌లో, 18వ వార్డు జోహరాపురంలో అమీనా అధ్యక్షతన , ఐద్వా నాయకురాలు ఉమా ఇంటి వద్ద మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర నాయకురాలు పి నిర్మల, జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, నాయకులు కెఎస్.పద్మ , నగర కార్యదర్శి బంగి పద్మ, సిఐటియు నాయకులు జి ఏసు మాట్లాడారు. పేదలను అణచివేస్తున్న భూస్వాములను ఎదిరించి ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టుల నాయకత్వంలో పది లక్షల ఎకరాల భూస్వాముల భూమి లేని పేదలకు పంపిణీ చేశారన్నారు. ప్రజలను చైతన్యవంతం చేసి పోరాట వీరులుగా తీర్చి దిద్దారన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నైజాం సర్కారును గడగడ లాడించిన వీర వనిత అని కొనియాడారు. ఆమె 12 ఏళ్ల వయసులోనే ఆంధ్ర మహాసభ ఆ తరువాత ఆంధ్ర మహిళా సభలో చేరారన్నారు. దాన్ని కొనసాగింపుగా పోరు బాట పట్టిన రాజక్క తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక బాధ్యతల్ని నిర్వహించారన్నారు. వందలాది పల్లెల విముక్తి పోరాటంలో అగ్రభాగాన నిలిచారన్నారు. నైజాం పాలనలో మహిళల పట్ల వివక్షత అత్యాచారాలు కొనసాగు తుంటే ఆ దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. ఆమె గుర్రపు స్వారీ చేసిన ధీరశాలి అని, తుపాకీ ఉపయోగించడంలో నైపుణ్యం కలిగిన మహిళ అని ఆమె త్యాగాలను మననం చేసుకుని ఆమె ఆశయాల కోసం మహిళలందరూ చైతన్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రమూన్‌బీ, రేష్మ ,విజ్జి ,నాగేశ్వరి, వేణి పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న ఐద్వా రాష్ట్ర నాయకురాలు పి నిర్మల, జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, తదితరులు

జోహరాపురంలో మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న ఎన్.అలివేలు, తదితరులు

జగనన్న విద్యా దీవెన కింద రూ. 24.38 కోట్లు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జగనన్న విద్యా దీవెన కింద కింద రూ. 24.38 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు బిసి కార్పొరేషన్ ఇడి ఎ.నాగేశ్వరరావు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం జగనన్న విద్యా దీవెన ద్వారా అక్టోబర్ – డిసెంబర్ 2022 త్రైమాసికానికి సంబంధించిన పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాన్ని సిఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి బిసి, ఎస్‌సి కార్పొరేషన్ల ఇడిలు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహా ఫార్విన్ పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా అర్హులయిన 39,312 మంది విద్యార్థులకు చెందిన 35561 మంది తల్లుల ఖాతాల్లో రూ.24.38 కోట్లు ప్రభుత్వం జమ చేసిందని వారు పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో జగనన్న విద్యా దీవెన కింద 39,312 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలలో రూ.24.38 కోట్లు జమ చేశామన్నారు. ఇందులో 9481 మంది ఎస్‌సి సంక్షేమ విద్యార్థులకు రూ.7.72 కోట్లు, 691 మంది ఎస్‌టి సంక్షేమ విద్యార్థులకు రూ.0.40 కోట్లు, 21116 మంది బిసి సంక్షేమ విద్యార్థులకు రూ.11.33 కోట్లు, 2111 మంది ఇబిసి విద్యార్థులు రూ.1.71 కోట్లు, 781 మంది కాపు విద్యార్థులు రూ.0.50 కోట్లు, 5006 మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులు రూ.2.61 కోట్లు, 126 మంది క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులు రూ.0.8కోట్లు లబ్ది పొందారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇడిలు సూచించారు. అనంతరం జిల్లాలో జగనన్న విద్యా దీవెన కింద అక్టోబర్ - డిసెంబర్ 2022 మాసాల పూర్తి స్థాయి ఫీ రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన రూ.24.38 కోట్ల మెగా చెక్కును అధికారులు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శి ఎస్ఎం.జయరాజు, అధ్యక్షులు జె.ఎల్లప్ప

యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

యుటిఎఫ్ కర్నూలు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్. మారెప్ప, అధ్యక్షులుగా జె.ఎల్లప్ప, సహాధ్య క్షులుగా రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం. జయరాజు, కోశాధికారి జి.హేమంత్ కుమార్, కార్యదర్శులుగా నవీన్ పాటి, ఎస్.ఇబ్రహీం, జి.భాస్కర్, టి.గాది లింగప్ప, జి.వెంకటేష్, ఎం.లక్ష్మీ దేవి, ఎస్.దావీదు, ఎ.దేవపాల్, పి.నాగలక్ష్మి, ఎస్ నరసింహులును ఎన్నుకున్నారు. జిల్లా ఆడిట్ కమిటీకి కన్వీనర్‌గా ఎన్ సి. మద్దిలేటి, సభ్యులుగా డి.కవులన్న, సుధాకర్, జి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్లుగా పి.ఖాసీం, ఎం.నాగరాజు, కె.యెహోషువ, జి. శ్రీదేవి ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి రాజీ హాజరయి ఎన్నికలను సజావుగా నడిపించారు.

ముగ్గురు ఇంటి దొంగలు అరెస్ట్

- రూ.9 లక్షల విలువ చేసే ఆభరణాలు స్వాధీనం

- కర్నూలు డిఎస్‌పి కెవి మహేష్ వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నగరంలో తరచుగా ఇళ్ల తలుపులు పగలగొట్టి లోపలికి చొరబడి దొంగతనాలకు పాల్పడే ముగ్గురుని అరెస్టు చేశామని కర్నూలు డిఎస్‌పి కెవి.మహేష్ తెలిపారు. ఈ మేరకు నాలుగో పట్టణ సిఐ శంకరయ్యతో కలిసి ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహిం చారు. డిఎస్‌పి తెలిపిన వివరాల ప్రకారం.... కర్నూలు నగరానికి చెందిన చాకలి అరవింద్, ఆకుల మహేష్ బాబు, వడ్డే రాజశేఖర్ జల్సాలకు అలవాటు పడి దొంగతనాల వైపు మొగ్గు చూపారు. ఈ మేరకు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొంతకాలంగా పలు ఇండ్ల తలుపులు పగలగొట్టి చొరబడి దొంగతనాలకు పాల్పడ్డారు. దొంగలపై కన్నేసి ఉంచిన నాలుగో పట్టణ పోలీసులు వారికి అందిన ఖచ్చితమైన సమాచారంతో ఈ నెల 18న ఉదయం 11 గంటలకు వెంకటరమణ కాలనీ టర్నింగ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద సదరు నిందితులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా దొంగతనాలు చేసినట్లు పెద్దల సమక్షంలో ఒప్పుకున్నారు. ఈ మేరకు వారి వద్ద నుంచి సుమారు రూ.9 లక్షల విలువ చేసే వివిధ రకాల బంగారు, వెండి ఆభరణాలతో సహా ఆపిల్ ఐఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ముగ్గురిని కోర్టులో హాజరు పరిచారు. సమావేశంలో ఎస్ఐ మోహన్ కిషోర్ రెడ్డి, కానిస్టేబుళ్లు ఖాద్రి, షాకీర్, కమాలి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి కెవి మహేష్

రాష్ట్ర సెపక్‌తక్రా విజేత కర్నూలు

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

రాష్ట్ర స్థాయి సీనియర్స్ సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ పోటీల పురుషుల విభాగంలో కర్నూలు జట్టు ప్రథమ స్థానం సాధించి విజేతగా నిలిచింది. నందికొట్కూరు లోని నవనంది స్కూల్ ప్రాంగణంలో గత రెండు రోజులుగా జరుగుతున్న 33వ రాష్ట్ర స్థాయి సీనియర్స్ సెపక్‌తక్రా ఛాంపియన్ షిప్ పోటీలు జరిగయి. ఆదివారం ఫైనల్స్ పోటీలో వెస్ట్ గోదావరి పై కర్నూల్ జట్టు 2- 0 స్కోర్ తో విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. మూడో స్థానంగా గుంటూరు నాలుగో స్థానాన్ని ఈస్ట్ గోదావరి దక్కించుకున్నాయి. అలాగే ఫైనల్స్ మహిళా విభాగంలో కర్నూల్‌పై అనంతపురం జట్టు 2-1 స్కోర్‌తో విజయం సాధించింది. మూడవ స్థానాన్ని ప్రకాశం జట్టు దక్కించుకోగా, వెస్ట్ గోదావరి జట్టు నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. గత రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి సెపక్తక్రా పోటీలు ఆదివారంతో విజయవంతంగా ముగిసాయి. బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు కెఇ.జగదీష్ కుమార్, అలాగే సీనియర్ న్యాయవాది దాశెట్టి శ్రీనివాసులు, శ్రీ నవనంది పాఠశాల వ్యవస్థాపకులు బి శ్రీధర్, విరామ ఫిజికల్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు విజేతలకు పథకాలతో పాటు ట్రోఫీలను అందజేశారు.

విజేతలకు బహుమతిని అందజేస్తున్న నిర్వహకులు

అన్నమయ్య జయంతి సభలో జంధ్యాల రఘుబాబు,జేషయ్య, ప్రిన్సిపల్ , విద్యార్థులు

అన్నమయ్య 520 జయంతి

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

అన్నమయ్య జానపద కళాక్షేత్రం సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక క్రిష్ణా నగర్‌లోని శ్రీ నటరాజ నాట్య సంగీత అకాడమీలో ఆదివారం అన్నమయ్య 520వ వర్ధంతి సభ నిర్వహించారు. అన్నమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సాహితీస్రవంతి రాష్ట్రకార్యదర్శి జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ సంగీతం సాహిత్యం ద్వారా భక్తిని, సామాజిక స్ఫూర్తిని తన కీర్తనల్లో అన్నమయ్య నిక్షిప్తం చేశాడన్నారు. రాజు నిద్ర బంటు నిద్ర ఒకటేనని, అలాగే ఏ కులానికి చెందినా మనుషులు ఉండే భూమి ఒక్కటేనని అన్నాడని, జంతువులందరిపై పడే ఎండ ఒకటేనన్నాడని అన్నారు. భక్తి పారవశ్యంలో కీర్తనలు రాసినా ఆయనలోని సాంఘిక కోణం బయట పడిందని, అందుకే వాగ్గేయకారుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచి పోయిందన్నారు. అన్న మయ్య జానపద కళాక్షేత్రం సొసైటీ బాధ్యులు జెఎన్.శేషయ్య మాట్లాడుతూ ఐదు వందల సంవత్సరాలకు పూర్వమే అన్నమయ్య సామాజికత కలిగిన అంశాల్ని తన కీర్తనల్లో చెప్పిన దార్శని కు డ న్నారు. నటరాజ నాట్య సంగీత అకాడమీ ప్రిన్సిపల్ జి.నారాయణస్వామి, అన్న మయ్య కీర్తనలు భావయుక్తంగా పాడి వినిపించారు. కళాకారులు వి.వెంకటరమణ, అరుణ, అనూరాధ, మనీష, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల సమస్యను పరిష్కరించాలి : ఐద్వా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మాట్లాడుతున్న ఎన్.అలివేలు

కర్నూలు నగరం బుధవారపేటలో మహిళలు ఎదుర్కొం టున్న మరుగుదొడ్ల సమస్యను పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, ఓల్డ్ సిటీ కార్యదర్శి పద్మ డిమాండ్‌చేశారు. ఆదివారం బుధవార పేటలో స్థానిక మహిళలు సమస్యలు ఎదుర్కొం టున్న ప్రాంతాన్ని వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ బుధవార పేట నుండి పాతబస్తీకి పోయే దారిలో శివాలయం వీధి చుట్టుపక్కల నివసించే మహిళలు స్థానికంగా ఉండే పబ్లిక్ టాయిలెట్స్‌ను ఉపయోగించుకుంటారు. గత సంవత్సరం నుండి పబ్లిక్ టాయిలెట్స్‌లో సౌకర్యాలు సరిగ్గా లేకపోవడంతో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, టాయిలెట్స్ లో ఉన్న మోటర్ కు ప్రత్యేకమైనగ్రిల్ లేకపోవడం వలన మున్సిపాలిటీ సిబ్బంది ఎప్పుడు పడితే అప్పుడు మెయిన్ గేట్ కు తాళం వేసుకొని వెళ్లి పోతున్నారన్నారు. కరెంటు సౌకర్యం కూడా సరిగ్గా లేదన్నారు. అధికారులు వెంటనే స్పందించాలన్నారు. లేకపోతే స్థానిక మహిళ లతో కార్పొరేషన్ ఆఫీస్ ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చ రించారు. ఐద్వా నగరకమిటీ సభ్యురాలు మహేశ్వరీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అదాని, అంబానీ సేవలో మోడీ

ఏప్రిల్ 5 న ఢిల్లీ పోరాట ప్రదర్శనలో పాల్గొనండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సమావేశంలో మాట్లాడుతున్న గౌస్ దేశాయి

అదాని అంబానీ సేవలో మోడీ తరిస్తున్నాడని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌసే దేశాయ్ అన్నారు. ఆదివారం కార్మిక కర్షక భవన్‌లో క ర్నూలు న్యాసిటీ రైస్ మిల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం సిహెచ్. సాయిబాబా అధ్యక్షతన నిర్వహించారు. గౌస్ దేశాయ్ మాట్లా డుతూ కేంద్రంలో మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు, రైతులు, ప్రజల సమస్యలను మరింత జటిలం చేస్తోదన్నారు. దేశంలో అత్యంత ధనవంతులయిన ఆదానీ, అంబాని వంటి వారి సేవలో మునిగి తేలుతోందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన కనీస ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, అదేమని అడిగిన వారిని జైళ్లకు పంపిస్తోందన్నారు. కార్మికులను యజమానులకు బానిసలు చేసే విధంగా మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పులు చేసి లేబర్ కోడ్లను పార్లమెంటులో తన మందబలంతో పాస్ చేసిందన్నారను. కార్మికులకు కనీస వేతనం, పనిగంటలు, ఇపిఎఫ్, ఇఎస్ఐ తది తర కార్మికుల హక్కు లపై దాడి చేసిం దన్నారు. హమాలీ కార్మికులు 60 సంవత్సరాల వరకూ పనిచేసి అనంతరం ఇంటికే పరిమితమైన వారికి పెన్షన్ సౌకర్యం కూడా లేని విధంగా చట్టాలు న్నాయ న్నారన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి. అంజిబాబు మాట్లాడుతూ అధిక ధరలను అరికట్టాలని, ఆహార, నిత్యావసరాలపై జిఎస్‌టి ఉపసంహరించు కోవాలని , పెట్రోల్, డీజల్, వంటగ్యాస్ పై ఎక్సైజ్ పన్ను తగ్గించాలని డిమాండ్ చేసారు

అక్రమ అరెస్టులను ఖండించండి : సిఐటియు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

విజయవాడలో జరుగుతున్న ఆందోళనకు బయలుదేరుతున్నారని అనుమానంతో ఇంటి దగ్గర ఉన్న సిఐటియు కార్యకర్తలను నాయకులను బలవంతంగా తీసుకుని వచ్చి పోలీస్ స్టేషన్లలో పెట్టడాన్ని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిఎస్.రాధాకృష్ణ, ఎండి.అంజిబాబు తీవ్రంగా ఖండించారు. ఓర్వకల్లో సిఐటియు మండల నాయకులు శ్రీధర్, షాజహాన్ మంత్రాలయంలో సిఐటియు నాయకులు జయరాజు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటమ్మను, కోడుమూరు సిఐటియు నాయకులు గఫూర్ మియా ,ఈరన్నలను, ఎమ్మిగనూరు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు గోవర్ధనమ్మను కోసిగిలో సిఐటియు నాయకులు రాముడును అరెస్టు చేయడం పట్ల నాయకులు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీని ప్రదర్శిస్తుందన్నారు. ప్రజల పైన ఎంత ఒత్తిడి తీసుకొని వస్తే అంత పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని వారు తెలిపారు. నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం మానుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న కెంగారమోహన్

మహేశ్వరయ్య స్మారక సాహిత్య పురస్కారానికి 39 కథాసంపుటాలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మహేశ్వరయ్య స్మారక సాహిత్య పురస్కారానికి తెలుగు రాష్ట్రాల నుంచి 39 కథా సంపుటాలు వచ్చాయని అవార్డు కమిటీ అధ్యక్షులు కెంగార మోహన్ అన్నారు. నగరంలోని టిజివి కళాక్షేత్రంలో ఆదివారం అవార్డు కమిటీ సమావేశం కార్యదర్శి డి.అయ్యన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ 1 జనవరి 2022 నుండి 31 డిసెంబర్ 2022 మధ్యకాలంలో ఏడాదిపాటు తెలుగు రాష్ట్రాల్లో ప్రచురించిన కథాసంపుటాలను అవార్డు కొరకు ఆహ్వానించామన్నారు. 15మార్చి ఆఖరు తేదిగా ప్రకటించడం మూలంగా తెలుగు రాష్ట్రాల నుండి విస్తృతంగా కథాసంపుటాలు పోటీకి వచ్చాయన్నారు. కథాసంపుటాలు తెలుగురాష్ట్రాల నుండి తెలంగాణ, కోస్తాంధ్ర, రాయలసీమ వంటి మూడు ప్రాంతాల నుండి కథా సంపుటాలు రావడం వల్ల ముగ్గురు న్యాయనిర్ణేతలు కలసి ఒక ఉత్తమకథాసంపుటిని ఎంపిక చేస్తారన్నారు. ఎంపికైన కథాసంపుటికి పురస్కారాన్ని ఏప్రెల్ 27న మహేశ్వరయ్య ద్వితీయ వర్ధంతి సభలో అందిస్తామన్నారు. సమావేశంలో కమిటీ కోశాధికారి ఆవుల చక్రపాణీయాదవ్, సభ్యులు సుధాకర్ పాల్గొన్నారు.

వైసిపి పతనం ప్రారంభం : టిడిపి

గూడూరులో కోట్లజయసూర్యప్రకాశ్‌రెడ్డి నాయక్వంలో

ప్రజాశక్తి-గూడూరు

తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల అభ్యర్థులు విజయంతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి నూతన ఉత్తేజం వచ్చిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం కోట్ల టీం సభ్యులు కర్నూలు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్, కెడిసిసి మాజీ డైరెక్టర్లు రాజారెడ్డి, ఆకెపోగు చిన్న బతుకమ్మ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు చెట్టుకింద మద్దిలేటి ఆధ్వర్యంలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి గృహంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపడుతుందని , అందుకు నిదర్శనం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలే అని ఆన్నారు. కవర్గాలలో టిడిపి జెండా ఎగిరేయడానికి అయా నియోజకవర్గాలలో సైనికుల్లా ఉన్నారని అన్నారు.

పసుపులలో టిడిపి సంబరాలు

కర్నూలు క్రైమ్: కర్నూలు మండలం పసుపుల గ్రామంలో టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. టిడిపి యువ నాయకులు బొగ్గుల దస్తగిరి, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున బాణ సంచాను పేల్చారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జిల్లా టిడిపి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ భారీ ఎత్తున నినాదాలు చేశారు. స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పట్టభద్రులు ఇచ్చిన తీర్పుగా దస్తగిరి పేర్కొన్నారు. పట్టభద్రులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

సి బెళగల్‌లో

పసుపలలో బొగ్గుల దస్తగిరి నాయత్వంలో సంబరాలు

సి బెళగల్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల గెలుపు సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు విష్ణువర్ధన్ సారథ్యంలో మండల మాజీ కన్వీనర్ పోలకల్ చిన్న తిమ్మప్ప విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎన్‌టిఆర్ పార్కులో మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి పలువురికి స్వీట్లు పంచారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో టపాసులు పేల్చి మాట్లాడారు. బాలాజీ వెంకటేష్, ధనుంజయ, తెలుగు మద్దిలేటి, గంగన్న, పెద్ద సోమప్ప, ఫొటో రాముడు, సోమేశ్వరరెడ్డి, జంపు రామాంజి, లక్ష్మన్న, జెక్రియ, రాజు పాల్గొన్నారు.

పెట్రేగిపోతున్న కుక్కలు

- తీవ్రమతున్న దాడులు
- భయాందోళనలో ప్రజలు
- స్తబ్ధతలో అధికారులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో రోజురోజుకు కుక్కలు పెట్రేగిపోతున్నాయి. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా కుక్కలు సంచరిస్తూనే ఉన్నాయి. మాటున ఉండి మనుషులపై దాడులు చేస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కల కాటుకు గురికాని వీధంటూ లేదంటున్నారు. ఇటీవల్లనే రాత్రి వేళా పట్టణంలోని కాజీపురకు చెందిన సచివాలయం వాలంటీర్‌పై దాడికి పాల్పడింది. వాలంటీర్ వికలాంగుడు కావడం ప్లాస్టిక్ కాలు ఉండటంతో ఎలాంటి గాయం కాలేదు. పట్టణంలోని చిన్న కమెళా, పెద్ద కమేల, చిన్న మార్కెట్, బుడ్డేకల్ విధుల్లో మాంసం దుకాణాల వద్ద వందల సంఖ్యలో కుక్కలు దర్శనమిస్తున్నాయి. అజాగ్రత్తగా ఆ ప్రాంతంలో సంచులు తీసుకునేవెళ్లేందుకు జంకుతున్నారు. మున్సిపాలిటీ అధికారుల లెక్కల ప్రకారం ఆదోనిలో సుమారు 4 వేల దాకా కుక్కలు ఉన్నాయని తెలుస్తుంది. పట్టణంలోని 7, 9, 13 వార్డుల్లో ఎక్కువగా కుక్కలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కుక్కల దాడుల్లో గాయపడిన వారు ప్రభుత్వ ఆసుపత్రికి క్యూ కడుతున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోనూ హైదరాబాద్ పట్టణంలోనూ కుక్కల దాడిలో పిల్లాడు మృతి చెందిన సంఘటన విధితమే. ఎక్కువగా చిన్నపిల్లలపై కుక్కలు దాడులకు

బుద్దేకల్ వీధిలో గుంపులుగా కుక్కలు ఉన్న దృశ్యం

పాల్పడుతుండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా కుక్కలను పట్టె వారి చేత ఇతర ప్రాంతాలకు వాహనాల్లో తరలించారు. వదిలినచోట వాటికి ఆహారం కొరత ఏర్పడి మళ్ళీ వీధుల్లోకి వచ్చాయని పలువురు చెబుతున్నారు. గతంలో అయితే కుక్కలు తినేందుకు ప్రత్యేకంగా ఆహార పదార్థాలు వేసేవారు ప్రస్తుతం అందరూ మితిగా ఆహార పదార్థాలు వండుకోవడం వల్ల కుక్కలకు తిండి కరువు కూడా అయిందని పలువురు చెప్తున్నారు. కుక్కలు పట్ల మానవతా దృక్పథం కనబరచాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కుక్కల బెడద నుంచి కాపాడేందుకు పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తాం

ఆదోని పట్టణంలో 42 వార్డుల్లో 4 వేలు కుక్కలు ఉన్నాయని అంచనా ఉంది. పట్టణం నుండి దూర ప్రాంతాలకు తీసుకెళ్లేందుకు కోర్టు నివేదిక, ప్రభుత్వ ఆదేశం ప్రకారం తమకు అధికారం లేదు. పట్టణంలో వేయి కుక్కలకు గత జనవరి, ఫిబ్రవరి మాసాల్లో వ్యాక్సినేషన్, కు.ని. ఆపరేషన్లు కూడా చేశాము. ఇంకా 3 వేల కుక్కలకు వ్యాక్సిన్ వేయాల్సి ఉంది. ఫిమేల్ కుక్కలకు కు.ని. ఆపరేషన్లు చేయడానికి పశుసంవర్ధక శాఖ జాయింట్ డెరెక్టర్‌కు విన్నవించామని, అందుకు వారు ఆదేశాలు కూడా ఇచ్చారు. త్వరలో కుక్కల సంతతి పెరగకుండా సమస్య పరిష్కారానికి తగిన చర్యలకు కృషి చేస్తున్నాము. కుక్కల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తపై సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తాము.

- రఘునాథ్ రెడ్డి మున్సిపల్ కమిషనర్

నేడు ఆదోనిలో స్పందన

ప్రజాశక్తి - ఆదోని

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడ్డ స్పందన కార్యక్రమాన్ని డివిజన్ కేంద్రమైన ఆదోనిలో సోమవారం యధాతథంగా నిర్వహిస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. రెవిన్యూ డివిజన్, మండల, మునిసిపల్ కార్యాలయాల్లో ప్రజల నుండి అధికారులు వినతులు స్వీకరిస్తారన్నారు. వ్యవస్థ పట్ల నమ్మకం కలిగేలా స్పందన దరఖాస్తులను అధికారులు పరిష్కరించాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సబ్ కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేసిన దృశ్యం

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి - ఆదోని

కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రభుత్వ బాలిక పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపా ధ్యాయుడు భూపాల్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో ఇంటర్‌గ్రెటిక్ ఎస్సీ హాస్టళ్లలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉత్తమ మార్కులు సాధిస్తే తల్లిదండ్రులకు, పాఠశాలతోపాటు గ్రామానికి మంచి పేరు వస్తుందని అన్నారు. ఇప్పుడు కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. కేంద్రాల దగ్గర ఎలాంటి సమస్య వచ్చినా ఎస్‌ఎఫ్ఐ నాయకులను సంప్రదించాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు విజయ్ కుమార్, హాస్టల్ వార్డెన్లు భారతి, మాదప్ప, సిద్ధప్ప, అనిల్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు సిగ్గుచేటు : సిఐటియు

కోసిగి రూరల్ : నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

చిప్పగిరి: అంగన్‌వాడీ వర్కర్స్‌ను అరెస్టు చేసిన పోలీసులు

ఎమ్మిగనూరు : అంగన్‌వాడీ వర్కర్స్‌ను అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్చి 20 తేదీన విజయవాడలో జరుగుతున్న ధర్నాకు వెళ్ళనీయకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయించడం సిగ్గుచేటు అని సిఐటియు కోసిగి మండల కార్యదర్శికె.రాముడు, రైతు సంఘం మండల కార్యదర్శి కె.వీరేష్ ఎస్‌ఎఫ్ఐ మండల కార్యదర్శి రాజు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్ర సందర్భంగా అంగన్వాడీ అక్కచెల్లెళ్లకు తెలంగాణ ప్రభుత్వం ఎంత వేతనం ఇస్తుందో దానికంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానని చెప్పి ఇంతవరకు వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. అంతేకాకుండా ఫేస్ యాప్‌ల పేరుతో అంగన్వాడీ ఉద్యోగులకు పరిభారం పెంచుతూ అనేక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇంటి అద్దె బకాయిలు కూడా చెల్లించలేదని వేతనాలు కూడా సక్రమంగా చెల్లించడం లేదని వారు అన్నారు. సమస్యలు పరిష్కరించాలని అడగడానికి వెళ్తే మమ్మల్ని వెళ్ళనీయ కుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయించడం దారుణం అన్నారు. సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని, ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అదేవిధంగా అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం ఐదు లక్షలకు, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, అద్దె బకాయిలు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఫేస్ యాప్ రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. **చిప్పగిరి :** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి సిబ్బంది చలో విజయవాడకు పోనివ్వకుండా అంగన్వాడీ వర్కర్లను పోలీసులు ఆదివారం గృహ నిర్బంధం చేశారు. అంగన్వాడీలు మాట్లాడుతూ మండల ంలోని అంగన్వాడీ సిబ్బందిని తమ ఇండ్లలోనే పోలీసులు గృహనిర్బంధం చేశారని అంగన్వాడి సిబ్బంది తెలియజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, నిరసన తెలియజేయడం తమ హక్కు అన్నారు. **ఎమ్మిగనూరు :** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20వ తేదీన విజయవాడలో జరుగుతున్న ధర్నాకు వెళ్ళనీయకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయించడం సిగ్గుచేటు అని సిఐటియు మండల కార్యదర్శి రాముడు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు శైలజ తదితరులు డిమాండ్ చేశారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు గోవర్ధనమ్మ ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్ర సందర్భంగా అంగన్వాడీ అక్కచెల్లెళ్లకు తెలంగాణ ప్రభుత్వం ఎంత వేతనం ఇస్తుందో దానికంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానని చెప్పి ఇంతవరకు వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. ఫేస్ యాప్‌ల పేరుతో అంగన్వాడీ ఉద్యోగులకు పరిభారం పెంచుతూ అనేక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం ఐదు లక్షలకు పెంచాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి, అద్దె బకాయిలు, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతున్న కార్యకర్తను పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి కార్యకర్తపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని అమరావతి నగర్‌లోని టీడీపీ కార్యకర్తమీద దాడి చేసిన వైసీపీ నాయకులను అరెస్ట్ చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలుపు సాధించినందుకు, శనివారం అమరావతి నగర్‌లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బాణాసంచాలు కాల్చినందుకు అమరావతి నగర్‌లో తెలుగుదేశం పార్టీ నేతలు ఎవ్వరు ఉండకూడదని హెచ్చరిస్తూ, రాళ్లతో దాడి చేయడం దారుణం అన్నారు. ఈ దాడిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త టీజీ వీరేష్‌కు తీవ్రగాయలు కావడంతో స్థానిక హాస్పిటల్‌లో అడ్మిట్ అవ్వడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు ఉమాపతి నాయుడు, బుద్దారెడ్డి, లక్ష్మీనారాయణ వెంకటేష్ జయ రాము, సజ్జత్, మహమ్మద్ ఆదివారం రాత్రి ఆదోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కి వెళ్లి బాధితుడు టీజీ వీరేశను హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు.

- వైసిపి కర్నూలు జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు రామాంజనేయులు

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ఆదోని

దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని కర్నూలు జిల్లా వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు, పెద్ద కడుబూరు సర్పంచ్ రామాంజనేయులు తెలిపారు. జాతీ య మాల మహానాడు ఆధ్వర్యంలో ఆదివారం ఆదోనిలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సిఆర్ స్వామి, గౌరవ అధ్యక్షులు తలారి అంజినేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాలలకే కర్నూలు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్ష పదవిని రామాంజినేయులుకి ఇవ్వడం హర్షణీయ మన్నారు. ఎస్సీలందరికీ న్యాయం చేస్తారని ఆశభావం వ్యక్తపరిచారు. రాష్ట్ర అధ్యక్షులు కల్లుపాతుల సురేష్ మాట్లాడుతూ పదవులు ఎన్ని వచ్చినా కాని కూలానికి కొంత సమయాన్ని కేటాయించి, మారుమూల గ్రామాల్లో ఎస్సీలను కొంచం దృష్టిలో ఉంచుకొని సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య తీరుస్తారని అన్నారు. రాష్ట్ర ఆడ్వేజర్ న్యాయవాది డి చంద్రయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను తీర్చాలని కోరారు.

కర్నూలు జిల్లా మాలమహానాడు అధ్యక్షులు జైభీమ్ సాయిరామ్ మాట్లాడుతూ అందరితో కలిసి కట్టుగా పని చేసే వారన్నారు. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కర్నూలు జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన ప్రతి విషయంలో నూ సీఎం, ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ల దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు బాబు, భీమేష్, పట్టణ అధ్యక్షులు బొబ్బిలి, కోసిగి మండల అధ్యక్షుడు ఈరన్న, ఆర్గనేజర్ కేశవ మాస్టర్, డివిజన్ గౌరవాధ్యక్షులు రాజోలప్ప, దేవనకొండ అధ్యక్షుడు మహనంది, నాగరాజు విద్యార్థి సంఘాల నాయకులు దస్తగిరి, వీరేష్ , మద్దిలేటి, యంకప్ప ఉన్నారు.

అధ్వానంగా మార్లమడికి రోడ్డు

- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఇబ్బందుల్లో రోగులు, ప్రయాణికులు గ్రామీణ ప్రాంత ప్రజలు

ప్రజాశక్తి - హోళగుంద

కర్ణాటక సరిహద్దు గ్రామము మార్ల మడికి రోడ్డు కర్ణాటక బార్డర్ లోకి అడుగు పెట్టడానికి 5 కిలోమీటర్లు మాత్రమే ఉంది. ఈ రోడ్లన్నీ గుంతలమయమై ఉండటంతో ఎక్కడికి వెళ్ళాలన్నా.. గంటల సమయం పడుతుంది. సమయం వృధా కావడమే కాకుండా నానా అవస్థలు పడి గమ్యస్థానానికి చేరుకొని హమ్మయ్య గడ్డం నుండి గట్టెక్కాము ఇక బయటపడ్డాం అనిపిస్తుందని ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. మార్ల మడికి రోడ్లో ఎల్లార్తి దర్గాకు వచ్చే భక్తులు అధిక సంఖ్యలో కర్ణాటక రాష్ట్రం నుండి ఇదే మార్గంలో చేరుకోవాలి. మార్లమడికి రోడ్డుకు వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలల తర్వాత నిధులు కేటాయించామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి తెలిపారు. రూ.2 కోట్ల 60 లక్షల మంజూరయ్యాయని, సంబంధిత శాఖ అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. మంత్రి శంకుస్థాపన చేశారు ఇక మన రోడ్డు పనులు పూర్తి అయినట్లు అని మండల ప్రజలు భావించారు. భూమి పూజ చేసి మూడు సంవత్సరాలు అయినా పనులు మొదలు పెట్టకపోవడంతో తమ బతుకులు ఇంతేనని మండల ప్రజలు పేర్కొంటున్నారు. హోళగుంద టు ధనాపురం రోడ్‌కు అయితే రూ.65 కోట్లు మంజూరు కాగా రూ.59 కోట్లతో గుత్తేదారులు పనులు దక్కించు కున్నారు. గత ఏడాది డిసెంబర్ నెలలో పనులు మొదలుపెట్టి రోడ్డుకి ఇరువైపులా పదును చేయడం ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,

ప్రయాణికులు ఈసారి కచ్చితంగా రోడ్ నిర్మాణ పనులు పూర్తి అవుతాయని భావించి ఆనందంలో మునిగిపోయారు. పనులు ప్రారంభించి నెల రోజులు పూర్తికాకముందే సదరు గుత్తేదారులు పనులు ఆపి వెనుతిరిగారు. బిల్లులు సకాలంలో రావడం లేదని, ప్రజా ప్రతినిధులకు పర్సంటేజీలు ఇవ్వాలని ఒత్తిడి పెట్టిడంతో గుత్తెదారులు వెనుతిరిగిన్నట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. హోళగుంద మండలానికి చేరుకోవాలంటే ఏ రోడ్‌లో చూసిన గుంతలు.. గుంతలుగానే దర్శనమిస్తున్నాయి. గర్భిణీలు, పాము కాటుకు గురైన వారు, దీర్ఘకాలిక రోగాలు కర్ణాటక రాష్ట్రం బళ్లారి లేదా కర్నూలు జిల్లా కేంద్రాలకు వైద్య పరీక్షల నిమిత్తం వెళ్లక తప్పడం లేదు. దీంతో ప్రయాణీకులు నరక యాతన అనుభవిస్తున్నట్లు బహిరంగంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి గుత్తేదారులతో చర్చలు జరిపి రోడ్ల మరమ్మతులు చేపట్టుటకు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయికి నదిచాగి హైస్కూల్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - కౌతాళం

2021-22 విద్యా సంవత్సరమునకు సంబంధించిన ఇన్‌స్పెయిర్-మానక్ సైన్సు ప్రాజెక్టుల జిల్లా స్థాయి ప్రదర్శనలో మండలంలోని నదిచాగి జిల్లా పరిషత్ కన్నడ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి చాకలి సోమశేఖర్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్, ఢిల్లీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలో ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి 24 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి సోమశేఖర్ ఎంపికవడంతో తల్లిదండ్రులైన చాకలి రామ, రుద్రమ్మలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. లక్ష్మీనారాయణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థి సోమశేఖరను సైన్సు ఉపాధ్యాయులు ప్రసాద్‌ని అభినందించారు.

మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి

వైసిపి పతనం ప్రారంభం : టిడిపి

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుతో వైసిపి పతనం ప్రారంభమయిందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రైవేటు అతిధి గృహంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి అధ్యక్షతన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఎన్నిక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టు అన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి కచ్చితంగా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చదువుకున్న యువత డబ్బులకు అమ్ముడు పోకుండా వాళ్ళు భవిష్యత్తు కోసం ఆలోచన చేసి తెలుగుదేశం పార్టీని బలపరచి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఓటర్లను బయపెట్టి దౌర్జన్యము చేసి గెలిచారని నైతిక విజయం పిడిఎఫ్ వాళ్లదే అని చెప్పారు. దేశ భవిష్యత్తును మార్చే సామర్థ్యం గల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు భయపడడం బాధాకరమన్నారు. టిడిపి బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ లను గెలిపించిన ప్రతి ఓటర్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు యల్లారెడ్డి, చావిడి వెంకటేష్, గోపాల్ రెడ్డి,చిలకలడోణ హనుమంతు, మాధవరం క్రిష్ణ మోహన్ రెడ్డి, వగరూరు అబ్దుల్ సాబ్, కలుదేవకుంట భీమయ్య, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్, మాలపల్లి చంద్ర, వట్టెప్ప నరసింహులు, మేకల నరసింహులు, లక్ష్మారి రామయ్య, వెంకట రాముడు, చెట్నిపల్లి తిక్కస్వామి గౌడ్,లక్ష్మయ్య, రవి, యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి యోబు, శివ, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, భూంపల్లి నీలకంఠ, లక్ష్మారి చిదానంద, బసలదొడ్డి క్రిష్ణ, దుద్ది నాగేష్ తదితరులు పాల్గొన్నారు. **కోసిగి రూరల్ :** ఎమ్మెల్సీ ఫలితాలతో వైసిపి ప్రభుత్వానికి పతనం మొదలైందని టిడిపి మండల అధ్యక్షులు జ్ఞానేష్, అయ్యన్న, భరత్ శెట్టి, ఉమర్‌లు అన్నారు. ఆదివారం గ్రామంలో టిడిపి నాయకులు బాణాసంచా పేల్చి,కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం టిడిపి ఇన్చార్జి తిక్కారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో కోసిగి మండలంలో ఈ గెలుపునకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పంపావతి, వీరారెడ్డి, శీను, మహదేవ, లక్ష్మీకాంత్, గోపాలు, వందగల్లు నరసింహులు, మైనార్టీ నాయకులు గౌస్, ఖలందర్, తదితరులు పాల్గొన్నారు. **ఆలూరు:** రాష్ట్రంలో పట్టభద్రులతోనే వైసిపి పతనం మొదలైందని ఆలూరు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. ఆదివారం టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపొందిన సందర్భంగా ఆలూరు వై జంక్షన్ నుండి నాయకులు,కార్యకర్తలతో భారీగా బైక్ ర్యాలీతో అంబేద్కర్ కూడలికి చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ టిడిపి ఎమ్మెల్సీగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలిపించిన ఆలూరు నియోజకవర్గ పట్టభద్రుల కు,అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి సి.నారాయణరెడ్డి,రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి మనేకుర్తి రాజశేఖర్, మండల కన్వీనర్ అశోక్, జిలా నాయకులు బాస్కర్, నరసప్ప,నారాయణ,నాగరాజు,కొమ్ము రామంజి, మండల నాయకులు చంద్రశేఖర్, ముద్దురంగా, మద్దిలేటి,విష్ణు,గుల్యాం రామంజి,శివ,రఘురామిరెడ్డి,రాము,మసాల జగన్, రామూర్తి, ఆనంద్, వెంకటేష్, లక్ష్మీ పతి, బాలరాజు పాల్గొన్నారు.

ఆలూరులో కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న టీడీపీ నాయకులు

మహారాజశ్రీ గౌరవనీయులైన రెండవ అదనపు జిల్లా జడ్జ్ కోర్ట్, ఆదోని
Guardian O.P.NO. 01 / 2023.
Between:
చిన్నపురం సునీత W/O. బోయ నీలకంట,
D/o. B. వీరేష్, వయస్సు: 21 సం॥లు.
బనవనూరు గ్రామము, ఆస్పరి మండలము,
కర్నూలు జిల్లా. ...పిటీషనర్
V/s
బోయ నీలకంట S/o. వెంకటేష్,
R/o. మూగతి గ్రామము, నందవరం మండలం,
కర్నూలు జిల్లా. ...రెస్పాండెంట్
జనరల్ నోటీసు టూ పబ్లిక్
ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా పై తెలిపిన పేటీషనర్ అయిన జనరల్ నోటీసు టూ పబ్లిక్ చిన్నపురం సునీత W/o. బోయ నీలకంట, D/o. B.వీరేష్, బనవనూరు గ్రామము, ఆస్పరి మండలము, కర్నూలు జిల్లాలో నివశిస్తున్న వీరు తెలియజేయడము ఏమనగా వీరి కుమారులు 1) సుశాంత్ నాయుడు (మైనర్) 2) తిరుమల నాయుడు (మైనర్) కు వారి తల్లిగా గార్డియన్ గా సదరు 1) సుశాంత్ నాయుడు (మైనర్) 2) తిరుమల నాయుడు (మైనర్) మైనర్లు అయినందువలన అతని న్యాచురల్ గార్డియన్ అయిన తల్లి చిన్నపురం సునీత గారు, సదరు ఆదోని యందు గౌరవనీయులైన రెండోవ అదనపు జిల్లా జడ్జ్ కోర్ట్, గార్డియన్ పిటిషన్ దాఖలు చేసియున్నారు.
కావున ఎవ్వరికైనా ఎటువంటి ఆక్షేపణలు గాని, అభ్యంతరములగాని ఉన్న యెడల తేది:23-03-2023 ఉదయం 10:30 గంటలకు పై కోర్ట్ ముందు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణులు తెలుపవచ్చును. ఎవ్వరూ హాజరు కాని యెడల పై కోర్ట్ వారు కేసును పిటిషన్ పరముగా తీర్మానం చేయబడును.
(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
వాయిదా తేదీ: 23-03-2023
D.నాగరాజు,
అడ్వకేట్ ఫర్ పేటీషనర్, ఆదోని
మొబైల్ : 9704537307

ప్రజాశక్తి
సోమవారం 20 మార్చి 2023 5
నంద్యాల

అంగన్‌వాడీ టీచర్లను అరెస్టు చేసి మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో మతోన్మాద రాజకీయం, కార్పొరేట్ దోపిడీ కవల పిల్లల్లా అవతరించాయని, దీనివల్ల దేశంలో దౌర్జన్యం హెచ్చరిల్లుతోందని,వీటి నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకొని దేశాన్ని కాపాడుకోవడానికి ప్రజలు పోరాటాల్లోకి వచ్చేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ పార్టీ నాయలకు, కార్యకర్తలకు సూచించారు. ఆదివారం పట్టణంలోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్‌లో సిపిఎం పట్టణ జనరల్ బాడీ సమావేశం నాయకులు డి రామ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమాఖ్య స్ఫూర్తిపై దాడులు పెరిగాయన్నారు. మోడీ విధానాలను వ్యతిరేకించిన వారిని దేశద్రోహులుగా ముద్ర వేస్తున్నారని తెలిపారు. దేశంలో 140 కోట్ల మంది ప్రజలు తమ వెనుక ఉన్నారనే భ్రమలో మోడీ ఉన్నారని, కానీ దేశంలో బిజెపికి 37 శాతం మంది మాత్రమే ఓట్లు వేశారని, 63 శాతం వ్యతిరేకించారని చెప్పారు. బిజెపి ఇతర ప్రభుత్వాలను గవర్నర్లతో అస్థిర పరచడం, ప్రతిపక్ష నాయకులను సిబిఐ, ఈడీల పేరుతో హింసించడం ఆ పార్టీ విధానంగా మారిందన్నారు. కార్పొరేట్లకు పన్ను మినహాయింపు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల నుంచి బడా వ్యాపారులు తీసుకున్న రూ.11 లక్షల కోట్లు వసూలుకు ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేస్తేనే దేశానికి మేలు జరుగుతుందన్నారు. కాబట్టి ప్రత్యామ్నాయ విధానాలతో దేశానికి మేలు జరుగుతుందని, అందుకు బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. దేశాన్ని చిన్నాభిన్నం చేసే దుర్మార్గమైన బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలను అడ్డుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసురత్నం, సీనియర్ నాయకులు ఏ.రాజశేఖర్, పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్, నాయకులు మీనాక్షమ్మ, శివమ్మ, పుల్లమ్మ, అక్కమ్మ, లక్ష్మీదేవి, సంజీవ రాయుడు, స్వాములు, సురేంద్ర, మాభాష, సుధాకర్, వీరన్న, వెంకటేశ్వర్లు, మల్లయ్య, గణపతి, రవి, మహమ్మద్, శివుడు తదితరులు పాల్గొన్నారు.

'చలో విజయవాడ'కు వెళుతున్న అంగన్వాడీ టీచర్లు అరెస్ట్

సమస్యలు పరిష్కరించమంటే అరెస్టులా..? : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని కోరుతూ నేడు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమంకు వెళుతున్న అంగన్వాడీ టీచర్లను ఆదివారం రాత్రి రైల్వే స్టేషన్లో పోలీసులు అరెస్ట్ చేసి మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంగన్వాడీ టీచర్ ఆటో ఎక్కలేదని ఓ పోలీసులు చేయి చేసుకున్నారని అంగన్వాడీ టీచర్లు వాపోయారు. జిల్లాలోని బనగానపల్లె, బండి ఆత్మకూరు, గడివేముల, కోవెలకుంట్ల మండలాల నుండి రైల్వే స్టేషన్‌కు తరలి వచ్చిన అంగన్వాడీ టీచర్లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు.

సమస్యలను పరిష్కరించమంటే అరెస్టులా..? : సిఐటియు

అంగన్వాడీ వర్కర్ల సమస్య లను పరిష్కారం చేయాలని చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిస్తే ఎక్కడికక్కడ అంగన్వాడీ కార్యకర్తలను, సిఐటియు నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమని సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. నంద్యాలలో సిఐటియు పట్టణ అధ్యక్షులు దర్శనం లక్ష్మణ్‌ను ఆదివారం ఉదయం 9 గంటలకు రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసన మండలి ఎన్నికల్లో నిరుద్యోగులు, కార్మికులు, ఉద్యోగులంతా కలిసి ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా ఓటు వేసి ఓడించినా సిఎం తీరు మారలేదన్నారు. రాష్ట్రానికి మరో 20 ఏళ్ల పాటు సిఎంగా ఉంటానని జగన్ చెప్పుకుంటూ కలలు కంటున్నారని, అవి కలలుగానే మిగిలిపోతాయని అన్నారు. వెంటనే అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో రాబోయే కాలంలో కార్మికులు, ఉద్యోగులు, ప్రజలంతా వైసిపి ప్రభు త్వాన్ని ఇంటికి సాగనంపుతారని హెచ్చరించారు. **బేతంచర్ల :** నేడు అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి తరలి వెళ్తున్న అంగన్వాడి టీచర్లను ఇళ్ల దగ్గరికి వెళ్లి నిర్బంధించి అరెస్టు చేయడం సరైంది కాదని అంగన్వాడీ మండల నాయకురాలు గురుజార్చి పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం అక్రమంగా ఇళ్ల వద్దకు పోలీసులను ఉసిగొల్పి అరెస్టు చేయించడం ఎంతవరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.

అడుగంటిన భూగర్భ జలాలు

- 3 గ్రామాల్లో పని చేయని చేతిపంపులు
- నీటి కోసం ఇబ్బందుల్లో ప్రజలు

ప్రజాశక్తి - రుద్రవరం

నిండు వేసవి.. దీనికి తోడు భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో రుద్రవరం మండలంలోని మూడు గ్రామాల్లో చేతిపంపులు పని చేయడం లేదు. దీంతో ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని హరినగరం, చిత్రేనిపల్లి, ముకుందాపురం గ్రామాల్లో దాదాపు 20 పైగా చేతి పంపులు ఉన్నాయి. ఫిబ్రవరి నెల చివరి వరకు భూగర్భ జలాల నిండుగా ఉండడంతో చేతిపంపుల ద్వారా నీరు వచ్చింది. ప్రస్తుతం మార్చి నెలలో భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోవడంతో చేతిపంపులకు నీరు రావడం లేదు. ప్రతి చేతిపంపులో 100 అడుగుల లోతు వరకు నీరు అందుతుంది. భూగర్భ జలాలు 130 అడుగుల లోతుకు పడిపోవడంతో చేతిపంపులకు నీరు అందడం లేదు. దీంతో ఈ మూడు గ్రామాల్లో ముకుందాపురం 4, హరినగరం 7, చిత్రేనిపల్లి 3 చొప్పున మొత్తం 14 చేతి పంపులు నీరు అందక పనిచేయడం లేదు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండటానికి చేతిపంపుల స్థానంలో సింగిల్ పేస్ మోటార్లు ఏర్పాటు చేసి నీటి సమస్య లేకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పని చేయని చేతి పంపు

శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు ప్రారంభం

- భృంగి వాహనంపై స్వామి అమ్మవార్లు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రంలో ఉగాది మహోత్సవాలు ఆదివారం సంప్రదాయబద్ధంగా ప్రారంభ మయ్యాయి. మహోత్సవాల్లో భాగంగా ఉదయం 9 గంటలకు సంప్రదాయబద్ధంగా దేవస్థానం కార్య నిర్వహణాధికారి లవన్న దంపతులు, వేద పండితులు, అర్చకులు యాగశాల ప్రవేశం, వేద స్వస్తి శివ సంకల్పం, గణపతి పూజ, పుణ్యాహ వాచనం, కంకణ పూజ, కంకణ ధారణ, వాస్తు పూజ, మండ పారాధనలు, చండీశ్వరపూజ, అఖండ స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా రుద్ర హెూమం, రుద్రపారాయణ, అమ్మవారి ఆలయంలో విశేష కుంకుమార్చనలు, నవవరార్చనలు, చండీహెూమం, సాయంత్రం 5:30 గంటల నుండి అగ్నిప్రతిష్ఠాపన, అంకురార్పణ, కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 8 గంటలకు స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం, అనంతరం ఏకాంత సేవ వంటి కార్యక్రమాలు జరిగాయి.

భృంగి వాహనంపై స్వామి అమ్మవార్లు

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలంలో జరుగుతున్న ఉగాది మహోత్సవాలలో భాగంగా మొదటి రోజు స్వామి అమ్మవార్లు భృంగి వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం నుండి రాత్రి వరకు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మండపంలో స్వామి అమ్మ వార్ల ఉత్సవమూర్తులను భృంగి వాహనంపై ఏర్పాటు చేసి ప్రత్యేక అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి అలంకారంలో అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భృంగి వాహనంపై ఉన్న స్వామి అమ్మవార్లను, మహాలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారిని వివిధ రకాల కోలాటం, చెక్కభజన, నృత్య ప్రదర్శన, వేదమంత్రాల మధ్య గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవంలో ముందుగా ఆలయ రాజగోపురం గుండా ప్రధాన వీధుల్లోకి ప్రవేశింపజేసి గంగాధర మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గంగాధర మండపం వద్ద నుండి నంది గుడి వరకు, అక్కడ నుండి బయలు వీరభద్ర స్వామి వరకు, అక్కడి నుండి ఆలయంలోకి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటక, మహారాష్ట్ర నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

భృంగి వాహనంపై స్వామి అమ్మవార్లు , మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారు

ఎస్ఆర్‌బిసి నుండి పొలాలకు సాగునీరు

ప్రజాశక్తి - గడివేముల

మండలంలోని దుర్వేసి గ్రామ పొలిమేరలో దాదాపు 200 ఎకరాల పంటలకు ఎస్ఆర్‌బిసి కాల్వ నుండి సాగునీటిని ఎమ్మెల్యే చొరవతో ఆదివారం అధికారులు విడుదల చేశారు. పంటలకు సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని దుర్వేసి గ్రామ సర్పంచి బండపల్లి మమత, వైసిపి నాయకులు బండపల్లి రమేష్, పోతిరెడ్డి పరమేశ్వర్ రెడ్డిలు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఎస్ఆర్బిసి ఇంజనీర్లతో, ఏకె ఆర్మేనేజర్ నరసింహారెడ్డితో సంప్రదించి 200 ఎకరాలకు ఎస్ఆర్బిసిని నుండి పంట పొలాలకు నీటిని వదిలేలా చర్యలు తీసుకున్నారు. దుర్వేసి గ్రామ ప్రజలు పంట పొలాలకు నీరు అందించిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎస్ఆర్‌బిసి నుండి పంట పొలాలకు నీరు విడుదల కోసం పనులు చేస్తున్న దృశ్యం

నిఖా కార్యక్రమంలో పాల్గొన్న బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

వివాహ వేడుకలో మాజీ సర్పంచి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని హనుమంతు గుండం గ్రామంలో ఆదివారం జరిగిన ముస్లిముల వివాహ వేడుకలకు బనగానపల్లె మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కోటపాడు శివరామిరెడ్డి, ఎర్రగుడి రాజగోపాల్, హనుమంతుగుండం వెంకటేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూటిపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండల పరిధిలోని గూటిపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆ గ్రామ సర్పంచి కోడెల శ్రీరాములు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గూటుపల్లి గ్రామంలో ఆయా కాలనీలకు 15 లక్షల రూపాయలు డిఎంఎఫ్ నిధులతో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేశామన్నారు. డ్రైనేజీ కాలువలతో పాటు వీధులలో గ్రావెల్ (మట్టి రోడ్డు) తోలించి శుభ్రంగా ఉంచే విధంగా, రోడ్లు వేస్తామన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు సౌకర్యం కలిగించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఆధార్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

ఆధార్ కార్డు క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సుబ్బరాజు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొలిమిగుండ్ల మండలంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 20, 21న చింతలాయపల్లి, 27న అబ్దుల్లాపురం, కోరుమాన్ పల్లి, 28న తోల్ల మడుగు, ఉమ్మాయిపల్లి, ఉమ్మాయి పల్లి తాండ, 29న అంకిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, గ్రామ పంచాయతీ ఆఫీస్‌లలో ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలన్నారు. **అవుకు :** మండలంలోని ప్రజలు తమ ఆధార్ కార్డులను మళ్లీ తప్పకుండా అప్డేట్ చేయించుకోవాలని ఎంపిడిఓ అజాం ఖాన్ తెలిపారు. 2010 నుండి 2016 వరకు ఆధార్ కార్డులు నమోదు చేసుకున్న వారందరూ తిరిగి మళ్లీ అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. పాన్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు వీటిలో ఏదో ఒకటి తీసుకొచ్చి ఆధార్ నమోదు కేంద్రంలో అప్డేట్ చేసుకోవాలని తెలిపారు.

నంబూద్రిపాద్, మల్లు స్వరాజ్యం

ఆశయాలను కొనసాగిద్దాం : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ నంబూద్రిపాద్, మహిళా సంఘం నాయకురాలు మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ధనుంజయ మీటింగ్ హాల్‌లో కామ్రేడ్ నంబూద్రిపాద్, మల్లు స్వరాజ్యంల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంబూద్రిపాద్ 1931లో స్వతంత్ర పోరాటంలో చేరి సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారన్నారు. మల్లు స్వరాజ్యం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఉద్యమ నిర్మాణం కోసం, మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యేసురత్నం, సీనియర్ నాయకులు రాజశేఖర్, పట్టణ కార్యదర్శి రణధీర్, నాయకులు పాల్గొన్నారు. **డోన్ :** స్థానిక బేతంచర్ల సర్కిల్లోని సిపిఎం కార్యాలయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు కొండయ్య, శివరాం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ మాట్లాడారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహిమాన్, సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు, సిపిఎం శ్రీరామనగర్, తారకరామ్ నగర్ శాఖ కార్యదర్శి షేమిం బేగం, అక్బర్ బాషా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కీ హరి, విజయ్, ఐద్వా పట్టణ నాయకురాలు గౌసియా, మాదేవి, సిపిఎం నాయకులు చంద్ర, శీను పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడులోని సిపిఎం కార్యాలయంలో మల్లు స్వరాజ్యం మొదటి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి సోమన్న, నాయకులు బాలయ్యలు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : నివాళ్లులర్పిస్తున్న నాయకులు

డోన్ : నివాళ్లులర్పిస్తున్న నాయకులు

పౌష్టికాహారాన్ని మహిళలకు అందిస్తున్న ప్రార్థన సమయం నిర్వాహకులు జాన ప్రభాకర్

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - డోన్

డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులు రొట్టె, పప్పు, గుడ్డు పౌష్టికాహారాన్ని దాతల ఆర్థికసహకారంతో ప్రార్థన సమయం నిర్వాహకులు జాన ప్రభాకర్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్లో ఉన్న వారు రొట్టె, పప్పు, గుడ్డు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదన్నారు. ఇటువంటి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎల్లయ్య, హెూసన్న వృద్ధాశ్రమం సూపర్వైజర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల నూక్లియస్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం బైపిసి చదువుతున్న చరితకు స్నేహిత ఫౌండేషన్ చైర్మన్ సురేంద్ర రెడ్డి ఫీజు నిమిత్తం రూ. 45 వేలు ఆర్థిక సహాయం ఆదివారం చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ మంచి ప్రతిభ పాటవాలు కలిగిన విద్యార్థిని ఆర్థిక ఇబ్బందులతో చదువు మధ్యలో ఆగిపోకూడదని, ఫీజు నిమిత్తం ఆర్థికసహాయం చేసినట్లు తెలియజేశారు. మనసున్న దాతలు ముందుకు వచ్చి సహాయం చేస్తే కొంత మందిని అయినా చదివించవచ్చని అన్నారు. స్నేహిత ఫౌండేషన్ విద్య వైద్యం సంబంధించిన సేవా కార్యక్రమాలు రాయలసీమ జిల్లాలో చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థిని చరితకు ఆర్థిక సహాయం కింద చెక్కు అందజేస్తున్న

రైతులకు నష్టపరిహారం అందజేయాలి

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

గత మూడు రోజుల క్రితం కురిసిన అకాల వర్షంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని చిన్న కందుకూరు గ్రామానికి వెళ్లి దెబ్బతిన్న పంట పొలాలను రైతులతో కలిసి ఆమె పరిశీలించారు. అలాగే చింతకొమ్మదిన్నె గ్రామంలో చెన్నూరు గ్రామంలోని పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం అందజేసి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి వెంట నాయకులు మాధవరెడ్డి, సిరివెళ్ల మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు వున్నారు. **గడివేముల :** మండలంలో అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మంచాలకట్ట గ్రామంలో అకాల వర్షంతో నష్టపోయిన మొక్కజొన్న, మిరప, అరటి తదితర పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. కొంతమంది రైతులు పంటలు కోసి కల్లాలో ఆరవేయగా కురిసిన వర్షానికి ధాన్యం రంగు మారడంతో వ్యాపారస్తులు కొనుగోలు చేయడం లేదని తెలిపారు. మరికొంతమంది రైతుల పంటలు పంట కోత చివరి దశలో ఉన్న సమయంలో పంట నేలపాలయ్యిందని అన్నారు. గతంలో తుఫాను రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించి వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, నారాయణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : పంట పొలాలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

గడివేముల : పంట పొలాలను పరిశీలిస్తున్న గౌరు వెంకట్ రెడ్డి

మాణిక్యం ఆచారి భౌతిక కాయాన్ని పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న టిడిపి డోన్ నియోజకవర్గ యువ నాయకులు ధర్మవరం

వ్యక్తి మృతి - ధర్మవరం గౌతమ్ రెడ్డి నివాళి

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలో తారకరామనగర్‌కు చెందిన వ్యక్తి మాణిక్యం ఆచారి ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసు కున్న టిడిపి డోన్ నియోజకవర్గ యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి అక్కడికి చేరుకుని మాణిక్యం ఆచారి భౌతిక కాయాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు. లీగల్ అడ్వజర్ అడ్వకేట్ ఆంజనేయులు గౌడ్, పాలరాజు, జయ రాముడు, పుల్లయ్య, ఖాజా, మాజీ కౌన్సిలర్ కవీశ్వరుడు, నాగేశ్వరరావు, వేంకటేశ్వర్లు, ఉమాపతి, విజయ్, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం పెట్టాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల ఎస్సీ వసతి గృహంలోని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం పెట్టడంలేదని, మెనూ ప్రచారం పౌష్టికాహారం పెట్టాలని పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి పి మద్రిస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం పగిడ్యాల ఎస్‌సి వసతి గృహాన్ని పిడిఎస్‌యు బృందం సందర్శించారు. ఈ సందర్భంగా మద్రిస్వామి మాట్లాడారు. వసతి గృహంలో విద్యార్థులకు పెట్టే బోజనం నాణ్యత లేదన్నారు. నీళ్ళ చారుతో చికెన్ పెట్టి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు రాజు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామంలో టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య శనిరవారం రాత్రి ఘర్షణ చోటు చేసుకుంది. టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థులు విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు బాణ సంచా పేల్చి సంబరాలు చేసుకుంటుండగా వైసిపి నేత, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి వర్గం అడ్డుకోవడంతో ఘర్షణ మొదలైంది. విషయం తెలుసుకున్న ముచ్చుమర్రి ఇన్‌చార్జి ఎస్ఐ మారుతి శంకర్ ప్రాతకోట గ్రామానికి చేరుకొని ఘర్షణను నివారించారు. వైసిపి నాయకుల ఫిర్యాదు మేరకు టిడిపి నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌ఛార్జి ఎస్ఐ తెలిపారు.

నేడు స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ సెంటినరీ హాలులో నేడు స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 9:30 గంటలకు జిల్లా అధికారులందరూ హాజరుకావాలని, అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణంలోని సద్దాంకాలనీలో కళ్యాణ సీతారామ లక్ష్మణ స్వామి ఆలయ నిర్మాణానికి బిజెపి ఆళ్లగడ్డ బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి నిర్వాహకులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు.

నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రజాశక్తి - కోయిలకుంట్ల

అకాల వర్షంతో నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కోవెలకుంట్ల, బనగానపల్లె, సంజామల మండలాల్లోని అమడాల, పొట్టిపాడు, గుల్లదుర్తి గ్రామాల్లో వేలాది ఎకరాల్లో దెబ్బతిన్న మిరప, మొక్కజొన్న, వరి పంటలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. బాధిత రైతులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది రైతుల ప్రభుత్వమని, నష్ట పోయిన ప్రతి రైతునూ ఆదుకుంటా మన్నారు. కోయిలకుంట్ల, సంజామల మండలాల్లో మిరప, మొక్కజొన్న, వరి పంటలు 5 వేల ఎకరాల్లో నష్టపోయాయని చెప్పారు. అమడాల గ్రామంలో మొక్కజొన్న, మిరప భారీ స్థాయిలో నష్టపోయారని, పొట్టిపాడు, గుల్లదుర్తి గ్రామాల్లో మిరప, మొక్కజొన్న, వరి పంటను నష్టపోయినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా, పార్టీలకతీతంగా నష్టపోయిన ప్రతి ఒక్క రైతుని వైయస్సార్ ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. అధికారులు కూడా రైతుల పట్ల మానవతా దృక్పథం చూపించి వారిని ఆదుకోవడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని చెప్పారు. ఈ విషయాన్ని రేపు జరగబోయే అసెంబ్లీలో కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా మన్నారు. కార్యక్రమంలో వైసిపి యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డి, నాయకులు కర్ర హర్షవర్ధన్ రెడ్డి, కోయిలకుంట్ల పట్టణ ఉపసర్పంచ్ జిసిఆర్ సూర్యనారాయణ రెడ్డి, ఎపి ఎన్జీవో సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ భీమిరెడ్డి నాగ ప్రతాపరెడ్డి, వెలగటూరు సర్పంచ్ ఎల్వి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అమడాల భాస్కర్ రెడ్డి, అమడాల వెంకటేశ్వర్ రెడ్డి, అమడాల సర్పంచ్ మద్దిలేటి, సౌదరదిన్నె సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, గుల్లదుర్తి పేరం నాగార్జున రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి రిషికేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి కృష్ణారెడ్డి, పొట్టిపాడు అందె శ్రీనివాసరెడ్డి, భీమునిపాడు అనిల్ కుమార్ రెడ్డి, కంపమల్ల లోకేశ్వర్ రెడ్డి, దశరథ రామిరెడ్డి చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి, కోవెలకుంట్ల మండల రెవెన్యూ అధికారి పుష్పకుమారి, ఈవోఆర్‌డి రాధికా రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ నిరంజన్, హార్టికల్చర్ ఆఫీసర్ ధరణి, రైతులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను ఎంపి పోచా పరిశీలన

ఉయ్యాలవాడ : మండలంలో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి పరిశీలించారు. సర్వాయి పల్లె, ఇంజేడు, ఉయ్యాలవాడ గ్రామలలో పర్యటించి అకాల వర్షాల వల్లన దెబ్బతిన్న మిరపను పరిశీలించి రైతులకు ఆదుకుంటామని భరోసా కల్పించారు.

కోవెలకుంట్ల : అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న మిర్చి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ఉయ్యాలవాడ : తడిసిన మిర్చి పంటను పరిశీలిస్తున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి

తరగతుల విలీనం రద్దు చేయాలి

- యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం డిమాండ్

ప్రజాశక్తి - నంద్యాల

3, 4, 5వ తరగతుల విలీనం వలన ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అయ్యాయని, వెంటనే విలీనంను రద్దు చేయాలని యుటిఫ్ నంద్యాల జిల్లా మొదటి కౌన్సిల్ సమావేశం డిమాండ్ చేసింది. యుటిఎఫ్ మొదటి కౌన్సిల్ సమావేశం ఆదివారం తాలూకా కార్యాలయంలోని నిషాంత్ భవన్‌లో పివి.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శులు ఎస్‌ఎస్.నాయుడు, నాగమణి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల మనుగడకు 117 జీవో శా పంగా మారిందని, దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాత్కాలిక ప్రాతిపదికన ప్రమోషన్‌లు ఇచ్చి సుదూర ప్రాంతాలకు బదిలీ చేశారని, దీని వలన ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. 14 రకాల యాప్‌లు ప్రవేశ పెట్టి భోధనకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారని, యాప్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తనిఖీల పేరుతో అధికారులు తీవ్ర వేధింపులకు పాల్పడుతున్నారని, వేధింపులు ఆపకపోతే ఆందోళనలకు వెనుకాడ బోమని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్ మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం భవిష్యత్‌లో క్రియాశీలకమైన పోరాటాలు నిర్మించి యుటిఎఫ్‌ను మరింత బలో పేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు నరసింహుడు, సుబ్బారెడ్డి, నాగస్వామి నాయక్, జాకీర్ హుస్సేన్, రామ్మోహన్, సత్య ప్రకాశం, శాంతి ప్రియ, ఫకృద్దీన్, అమీర్ అహ్మద్, కిషోర్, అమీర్ అహ్మద్, రామ కృష్ణుడు, రఫి అహ్మద్, దస్తగిరి, వెంకటేశ్వర రెడ్డి, గోపాల్, రాజ శేఖర్, బాల స్వామి, అరవింద్, శ్రావణ్, రమణ, రామకృష్ణ రెడ్డి, కార్య కర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న

ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి రక్తదానం

ప్రజాశక్తి - బనగానపల్లె

నంద్యాలలోని సైమా హాస్పిటల్‌లో రక్తహీనతతో బాధపడుతున్న మహిళ షాహిరున్‌కు బి పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో బనగానపల్లెకి చెందిన ఫ్రెండ్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి ఆదివారం రక్తదానం చేశారు. అడిగిన వెంటనే వచ్చి రక్తాన్ని ఇచ్చినందుకు షాషావలికి, బ్లడ్ గ్రూప్ సభ్యులకు పేషెంట్ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా షాషావలి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు మిత్రులతో కలిసి ఫ్రెండ్ బ్లడ్ గ్రూపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ స్పందిస్తే పేషంట్‌లకు, గర్భిణులకు, యాక్సిడెంట్ జరిగిన వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా సమయానికి రక్తం అందుతుందన్నారు. అందరి సహాయ సహకారాల వల్ల తాను మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రస్తుతం 21వ సారి రక్తదానం చేసినట్లు తెలిపారు.

21వ సారి రక్తదానం చేస్తున్న ఫ్రెండ్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి



అధ్యక్ష, ఉపాధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

తాపీ, కార్మిక సంఘం యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో లక్ష్మీనరసింహ బిల్డర్ల తాపీ కార్మిక సంఘం నూతన కార్యవర్గంను ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా షేక్ హుస్సేన్ వలి, ఉపాధ్యక్షులుగా ఎస్. శేఖర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులను యూనియన్ నాయకులు పిఓపి హుస్సేన్ భాష, కాంట్రాక్టర్ నన్నేబై గారి జీలాన్ బాషాలు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తాపీ కార్మికుల సమస్యలపై పోరాడుతామన్నారు. ఆళ్లగడ్డ మండల పరిధిలోని పనులు ఈ మండల కార్మికులే చేయాలని తీర్మానం చేశారు. వేరే కార్మికులు, మేస్త్రీలు వచ్చి పని చేయడం వల్ల మండల మేస్త్రీలకు పని లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. దీనిని అరికట్టడానికి ఆళ్లగడ్డ మండల పనులు ఇక్కడి మేస్త్రీలే పనిచేసేలా తీర్మాణం చేశారు.

యువత స్వయం శక్తితో ఎదగాలి : వైసిపి

ప్రజాశక్తి - చాగలమర్రి

యువత, నిరుద్యోగులు స్వయం శక్తితో ఎదగాలని వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి బాబులాల్ సూచించారు. ఆదివారం చాగలమర్రిలోని పెద్దమకానం వీధికి చెందిన నిరుద్యోగి ముల్లా రాజా అహమ్మద్ కొత్తగా ఏర్పాటు చేసిన చికెన్, చేప వంటకాల తయారీలో ఉపయోగించే మసాలా చిన్న తరహా యంత్రం యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి చిన్న తరహా కుటీర పరిశ్రమల ఏర్పాటుతో చదువుకున్న యువకులు తమ కాళ్ళపై నిలబడి జీవించవచ్చునారు. బ్యాంకులు ఇటువంటి చిన్న తరహా కుటీర పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించి రుణాలు ఇస్తే బాగుంటుందన్నారు. అనంతరం బాబులాల్‌ను, ఉప సర్పంచి సోహెల్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫి, ఎంపిటీసి ఫయాజ్, ప్రభుత్వ ఖాజీ యూనస్, టీచర్ ముల్లా ఖిజర్, సయ్యద్ మహబూబ్‌బాష, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ ష్యాబుల్ మొహిద్దీన్, వైసిపి నాయకులు ముల్లా ఖాదర్ భాష, షేక్ షబ్బీర్, బ్రాందీన్, కరిముల్లా, రఫి, శ్రీనివాస గౌడ్, లడ్డు బాష, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రిలో మసాలా తయారీ యూనిట్‌ను ప్రారంభిస్తున్న వైసీపీ రాష్ట మైనార్టీ సెల్ కార్యదర్శి బాబులాల్

పరామర్శిస్తున్న దృశ్యం

బాధిత కుటుంబాలకు నేతల పరామర్శ

ప్రజాశక్తి - శిరివెళ్ల

శిరివెళ్ల పొలిమేర పరిధిలో రెండు రోజుల క్రితం పిడుగుపాటుకు గురై ఒకరు మృతి చెందగా, ఆవులు, గొర్రెలు, సైతం మృతి చెందిన సంఘటన విధితమే. ఈ నేపథ్యంలో బాధితులైన గొల్ల ఆంజనేయులు కుటుంబ సభ్యులను, శంకర్, శ్రీరాములు, ఇతర బాధిత కుటుంబ సభ్యులను సర్పంచి పెద్ది రమణయ్య, మాజీ ఆలయ చైర్మన్ కొట్టే జయ లక్ష్మమ్మ, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్ పచ్చర్ల డివి రమణ, వైసిపి నాయకులు, పార్టీలకతీతంగా ప్రముఖులు పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యులకు జరిగిన నష్టాన్ని ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బిజేంద్రా రెడ్డిల దృష్టికి తీసుకువెళ్ళామని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలని వెంకట స్వామి, ఈశ్వరయ్య, పూల భాష, గ్రామ ప్రముఖులు, ప్రజలు కోరారు.

సైనిక్ స్కూల్‌కు బేతంచర్ల విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - బేతంచర్ల

బేతంచెర్లకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి వివేక్ ఆలిండియా సైనిక్ స్కూల్‌కు ఎంపికయినట్టు బేతంచెర్ల సుమేధా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ విజయ నాగరాజు ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి 8న జరిగిన ఆలిండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్ రాసిన వివేక్ 300 మార్కులకు గాను 238 మార్కులు సాధించి టెస్ట్ ర్యాంకింగ్‌లో 6,005 ర్యాంక్ సాధించి తమిళనాడులోని వికాస్ సైనిక్ స్కూల్‌కు ఎంపికయ్యాడని తలెఇపారు. ఎంపి పట్ల సుమేధా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

అనుమానాస్పద మృతిపై విచారణ

ప్రజాశక్తి - శిరివెళ్ల

శిరివెళ్లకు చెందిన హెచ్.ఎస్.రవూఫ్ (57) అనుమానాస్పద మృతిపై పోలీసులు పలు రకాలుగా విచారణ ప్రారంభించినట్లు సమాచారం. గత రాత్రి సిరివెళ్ల మెట్ట సమీపంలోని జాతీయ రహదారిపై తీవ్ర గాయాలతో హెచ్ఎస్.రవూఫ్ మృతి చెంది ఉండగా గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. సిరివెళ్ళకు చెందిన అబ్దుల్ రవూఫ్‌గా గుర్తించారు. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం వల్లనే మృతి చెందాడా లేక ఏదైనా సంఘటన జరిగిందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అబ్దుల్ రవూఫ్ గతంలో ఎంపీగా, ఎమ్మెల్యేగా పోటీ చేసి బరిలో నిలిచినట్లు గ్రామస్తులు తెలిపారు. కొందరు ఎమ్మెల్యే రవూఫ్‌గా, మరికొందరు తిక్క రవూఫ్‌గా పిలుస్తుంటారని, జీవితమంతా అవివాహితుడుగానే గడిపారని గ్రామస్తులు తెలియజేశారు.

మృతి చెందిన రవూఫ్

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా జి.రామమూర్తి

ప్రజాశక్తి-డోన్

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా జి.రామమూర్తి ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడి ఎం.వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం నంద్యాల జిల్లా యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశంలో భాగంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా జి.రామమూర్తి ఎంపిక కావడం పట్ల యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవ అధ్యక్షులు నరసింహుడు, పూర్వ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్ ఎస్ బాబు, డోన్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, సహాధ్యక్షులు మనోహర్, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర్లు, డోన్ మండల శాఖ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా జి.రామమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా బాధ్యతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా జి రామమూర్తి ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

టిడిపి మహిళా పట్టణ అధ్యక్షురాలుగా విజయగౌరీ యాదవ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

టిడిపి నంద్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలుగా విజయ గౌరీ యాదవ్ ఎన్నికయ్యారు. ఆదివారం టిడిపి నంద్యాల ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని ఆమె మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం విజయ గౌరీ యాదవ్ మాట్లాడుతూ పట్టణంలో టిడిపి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. పార్టీలోకి మహిళల పాత్రను పెంచేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. తనకు నంద్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు, ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబుకు, జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట రెడ్డికి, నంద్యాల నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డికి, పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్‌కు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని కలిసిన అధ్యక్షురాలు విజయ గౌరీ యాదవ్

చౌడేశ్వరి దేవస్థానంలో జిల్లా జడ్జి

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి దేవస్థానంలో కర్నూలు జిల్లా జడ్జి ఎన్.శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానానికి వచ్చిన జిల్లా జడ్జి ఎన్.శ్రీనివాసరావుకు ఆలయ ఈవో రామానుజన్ ఆధ్వర్యంలో పూజారులు, సిబ్బంది పూర్ణకుంభాభిషేకంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జడ్జి దంపతులు అమ్మవారికి కుంకుమార్చనతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో ఆధ్వర్యంలో జిల్లా జడ్జి దంపతులకు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు

జడ్జి దంపతులను సత్కరిస్తున్న సిబ్బంది

వైసిపి నేతల కళ్లు నేలకు చూడాలి

- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంతో మిన్నంటిన సంబరాలు

నంద్యాలలో మాజీ ఎమ్మెల్యేకు స్వీటు తినిపిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్రంలో ఎంఎల్‌సి ఫలితాలతో నెత్తి కెక్కిన వైసిపి నేతల కళ్లు నేలకు చూడాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి సూచించారు. రాష్ట్రంలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి స్వీప్ చేసిన సందర్భంగా నంద్యాలలో భూమా ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. గాంధీ చౌక్ సెంటర్‌లో భూమా ఆధ్వర్యంలో నేతలు, కౌన్సిలర్లు, కార్యకర్తలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టభద్రుల అభ్యర్థికి మద్దతు నిచ్చిన పిడిఎఫ్, ఎస్డిపిఐ నేతలకు భూమా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భూమా మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి 151 సంఖ్యను చెప్పుకుంటూ అరాచకాలకు తెరతీసిందన్నారు. వైసిపి ప్రభుత్వానికి 100 తప్పులు పూర్తి అయ్యాయని, 2024 ఎన్నికల్లో ప్రజలు పెద్ద శిక్ష విధించేందుకు సిద్దం అయ్యారన్నారు. ఇదే లక్ష్యం ఇదే స్ఫూర్తితో చంద్రబాబుని ఘనంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి హోదాలో అడుగు పెట్టేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పోరాటం చేద్దామన్నారు. టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మూడు స్థానాల్లో గెలవడం చారిత్రాత్మకమని, ఇది వైసిపి పాలనకు, జగన్ అవలంబిస్తున్న దౌర్జన్యాలకు చెంపపెట్టు అని టిడిపి రాష్ట్ర నాయకులు, మాజీ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మోమిన్ ఇస్మాయిల్, జబివుల్లా, రేడియం నూర్ అహ్మద్, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు మనోహర్, ఆరో వార్డు ఇన్చార్జ్ ఇలియాస్, గఫూర్, ఉస్మాన్ భాష, మాసూం వలి తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్‌ల ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి గెలపొందడంతో నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, సలహాదారుల కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, మాజీ ఎంపిపి దేవరబండ వెంకటనారాయణ గౌడ్, బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున, ఎర్రగుంట్లపల్లె వేంకటేశ్వర రెడ్డి, పెద్దపూదేళ్ళ ప్రసాద్ రెడ్డి, యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి, కమలాపురం రమేష్, జిల్లా బిసి సెల్ కమిటీ నాయకులు మల్లెంపల్లె జయ్యన్న, మండల ఉపాధ్యక్షులు మిద్దపల్లె గోవిందు, ప్రధాన కార్యదర్శి ఎల్‌ఐసి శ్రీరాములు, జిల్లా తెలుగు యువత కమిటీ సభ్యులు గుమ్మకొండ హరిశంకర్, నియోజకవర్గ అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, బిసి కమిటీ నాయకులు వలసల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. **గడివేముల :** టిడిపి పాణ్యం నియోజకవర్గం ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు బాణసంచా కాలుస్తూ, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి మండల నాయకులు, మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బిడుదురు సీతారాం రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రఫిక్, బూజునూరు రామచంద్రారెడ్డి, కృష్ణ యాదవ్, శ్రీనివాస యాదవ్, షణ్ముఖ రెడ్డి, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, రంగస్వామి నాయక్, మీడియా కోఆర్డినేటర్ సుభద్రమ్మ, తెలుగు మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, గడిగరేవుల శ్రీనివాసులు, నాగరాజు, దిలీప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. **రుద్రవరం :** మండల కేంద్రం రుద్రవరంలోని అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలిలో టిడిపి నాయకులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, పెద్ద పుల్లారెడ్డి, బండారు బాలరాజు, అల్లడి శేఖర్, లక్ష్మీకాంత్ యాదవ్, శ్రీనివాసులు, దస్తగిరి, రాజశేఖర్ రెడ్డి, రెక్కల మనోహర్ రెడ్డి, మజ్జిగ చంద్ర, రామయ్య, నాగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఉయ్యాలవాడ :** ఉయ్యాలవాడలోని బస్టాండ్ ఆవరణంలో బుడ్డా వెంగళరెడ్డి, నరసింహారెడ్డి విగ్రహాల వద్ద టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల నాయకుడు కుడాల నారాయణరెడ్డి, బోరెడ్డి శేఖర్ రెడ్డి, మాయలూరు నాగేశ్వర్ రెడ్డి, చింతా ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** మండలంలోని లక్ష్మాపురం గ్రామంలోని టిడిపి నాయకులు బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి నంద్యాల జిల్లా తెలుగు యువత సభ్యులు మద్దిలేటిగౌడు మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి వార్డు సభ్యులు ఉశేనాలం, నాయకులు షమిన్(సిఎం), కుమ్మరి గోవిందు, నరేంద్ర, ఎస్.వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పగిడ్యాల : లక్ష్మాపురంలో బాణ సంచా పేల్చి సంబరాలు చేసుకుంటున్న నాయకులు

ఆత్మకూరు : మాట్లాడుతున్న రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అహ్మద్ హుస్సేన్

ఉయ్యాలవాడలో...

రుద్రవరంలో...